# నిర్దోషి

రచన :
"ప్రవీణ్‌సుశ్రీ"

(గత సంచిక తరువాయి)

వీరు ఏ పనైనాకూడ బీల్కాని ఎంతఅసాధ్యమైనదానైనా అతివిచిత్రంగా అవలీలగా చేసితీరుతారు. బడికిపోకండా వూరివెలపలవున్న మామిడి తోటలోకి చొరబడి, కాయలను పిందెలను తినిపారేసినా, ఇంటి కాంపౌండు గోడలుదూకి, జామపండ్లు కాజేసినా, ఇంకా వీధుల్లో, బజార్లలోపడి నానాగొడవలు జేస్తున్నా ధనవంతుల బిడ్డలవడంవలన ఆ చుట్టుప్రక్కల వున్నవాళ్ళు ఎవరూగూడా చేసెఆగడాలను ఆపలేక పోయారు.

"గిరి" శంకరం అనే ఓపెద్ద ధనవంతుని ముద్దుల కొడుకు. ఎదుటివారి బాధలను గమనించె మంచి స్వభావం గలవాడు శంకరం. అతడు ధనవంతుడు అయినా అతనికి మచ్చుకగర్వం అనేదిలేదు. పేదల యెడల జాలితలుస్తాడు తనకు తోచిన సహాయం చేస్తాడు, చాలామంచివాడు.

ఇక పోతే! అతని భార్యపేరు కాంతమ్మ. శంకరం ఎంత మంచివాడో అంత చెడుస్వభావం గలది ఈమె. ఒకిగయ్యాళి ... పరమలోభి ఓర్వలేని తనం, అసూయ, ద్వేషం ... ఇంకా మిగతావుండవల్సిన దుర్గుణాలన్నీ ఈమెలో తు.చ.పొల్లు పోకుండా మూర్తీభవించాయి. అందుకే! ఈమెను చాలా మంది సూరేకాంతం అని అంటుంటారు గూడా. ముందు వెనుక ఆలోచించదు. చాలాతొందర మనిషి. గిరి ఈమె ఏకైక పుత్రుడవడం వల్ల చాలా గారాభంగా పెంచింది...గిరి అలాపోకిరిగా తయ్యారవ్వడానికి ముఖ్యకారణం...ఈమె గారాబపెంపకం అనక తప్పదు.

వీరి ఇంటిలోనే లక్ష్మమ్మ పనిమనిషిగా కుదిరింది. మంచిగా నడుచుకుని త్వరలోనే యజమానుల మన్నలను పొందింది. రామూ "స్కాలర్‌షిప్" లపై బుద్ధిగా తనచదువును సాగిస్తున్నాడు. తల్లి సంపాదన ఇంటిలోకి సరిపోతుందేది. రాముకు కాస్తవూహవచ్చిన తర్వాత తనతల్లి పడేకష్టాన్నితను అర్ధంచేసుకుని, తనుబుద్ధిగా చదువుకొని, వుద్యోగం సంపాదించుకొని తనతల్లిని సంతోషపట్టాలని నిర్ణయించుకున్నాడు. "రాము" అంత చిన్నతనంలోనే చదువు యెడల అంత ఆశక్తికల్గి వుండటం లక్ష్మమ్మకు ఎంతో ఆనందాన్ని కూర్చింది.

◆ ◆ ◆

ఒకరోజు రామును లక్ష్మమ్మస్కూలుకు తయారు చేస్తుంది. రాము అంతపెద్దవాడైనా రోజూ లక్ష్మమ్మే తయారుచేసి పంపుతూంది. తలదువ్వుతూంది. ఆమె మనసులో ఏదో మదన పడ్తూంది. ఏదో తీరని ఆవేదన ఆమెలో దాగివుంది. అది కనుకొనల నుండి ధారగా పెల్లుబుకి వస్తూంది. ప్రక్కనున్న అద్దాన్ని అందుకో బోతున్న రాముచేతిపై వెచ్చగానీటి బొట్లు పడ్డంతో రాము తలెత్తి అమాయకంగా తల్లివైపుచూశాడు. తల్లి ఏడుస్తూంది. ఎందుకు ఏడుస్తూందో అర్ధంగాక ఆ పసి హృదయం పరి! పరి! విధాల పరితపించింది. అక్షణం లోనే! ఆచిన్న లేతహృదయంలోనే! ఏమేమో! పెద్ద! పెద్ద! ఆలోచనలు బయలుదేరాయి. "అమ్మా" అని ఆచిన్నారి చేతులతో తన కన్నీటిని తుడిచేంత వరకు లక్ష్మమ్మ యధాస్థితికి రాలేక పోయింది. పొంగిపొరలుగా వస్తున్న ఆమెదుఃఖ సాగరాన్ని "అమ్మా"! అనే ఆప్యాయిత పిలుపుగట్టుతో ఆపగలిగాడు రాము "లక్ష్మమ్మ" ఒక్కసారిగా తృప్తిపడి కళ్ళుతుడుచుకుంది. "ఎందుకమ్మా ఏడుస్తున్నావు? అమ్మా!... నాతో చెప్పవూ?" అన్న రాముప్రశ్నకు ఏమిచెప్పాలో అర్ధంకాలేదు. అంత తొందరగా, తేల్గ్గా సమాధానం చెప్పలేనిదా చిన్నవానిప్రశ్న ఇపుడు చాలాపొరపాటు జరిగిపోయింది. రాము ఇంతవరకు తన కన్నీళ్ళను చూచి ఎరుగడు. ఇంతకుముందెప్పుడూ రాముముందిలాగ ఏడవలేదు. ఎంత బాధనైన తనమ మనస్సులోనే దాచుకుందిన్నాళ్ళుగ. ఇపుడు రాముకు ఏమి సమాధానం చెప్పాలో తెలియడం లేదు. ఎంత ఆలోచించినా "మీనాన్నను గురించి ఏడుస్తున్నా బాబూ", అని తను ఎలా చెప్పగలదు?...అలాగే రామును చూస్తూవుండి పోయింది

అంతకంటే మరింకేమీ చేసేది లేక.....అలాగే! తన వైపు చూస్తున్న తల్లివైపు రాముచూస్తు ఏదో గ్రహించిన వాడిలా..."ఏడ్వకే! అమ్మా! నాన్న పట్టం నుండి త్వరగా వస్తాడులే!...అమ్మా! నీ వేడుస్తుంటే! నాకూ ఏడుపొస్తుంది. ఏడ్వకే! అమ్మా!" అంటూ తనచేతి వ్రేళ్ళతో రాముతల్లి కన్నీటిని తుడుస్తుండగానే "బాబూ!" అంటూ ఆచేతులను తీసుకునీ ముద్దు పెట్టుకుంది కళ్ళకద్దుకుంది...ప్రేమగా హృదయానికి హత్తుకుంది. అంతే!...ఒకక్షణం అలావుండియియారు...

తల్లిహృదయంలో కాసేపుతలదాచుకుని ఏదోజ్ఞప్తికి వచ్చినవాడిలా వెంటనే "అమ్మా! మరే! ఆకిట్టిగాడు లేడూ! "అరే! మీ నాన్న చనిపోయాడురా!" అని ఎపుడూ అంటుంటాడమ్మా! ఆ వెధవ నాకంటే! పెద్దవాడయి పోయాడు హు! లేకుంటేనా?" అని



బాబ్ & బాబ్ ఆర్ట్ పిక్చర్స వారి
"ఓమనిషి తిరిగి చూడు"
చిత్రంలో జయసుధ

పిడికిలిబిగించాడు. "అమ్మా! నిన్నగూడా అలాగే అన్నాడే! అంటేనూ పోరామీనాన్నే చనిపోయాడు, మా నాన్నపట్నం వెళ్ళాడు. వచ్చిన తర్వాత మా నాన్నతో చెప్పి తన్నిస్తాను చూడరా!" అని అన్నానే అంటేనూ వాడే మానాన్న చనిపోయాడంటావురా! వెధవా! వున్నమాటంటే ఉలుకెందుకురా! అని నన్ను వాడు కొట్టాడే! అంటూ తల్లికి తన వీపు చూపించాడు. వీపు మీదున్న వాతలను చూసింది లక్ష్మమ్మ. ఆ వాతలను చూసాక తల్లిహృదయం ద్రవించింది.....ఏమితీసుక కొట్టాడో ఏమో గాని...వీపుమీద బాగా వాతలు పడివున్నాయి.

...తన చల్లని చేతితో...అప్యాయంగా నిమిరింది.

...ఆమెకు అవిచూడగానే దుఃఖం పెల్లుబికి వచ్చింది. వెళ్ళి కిట్టిగాన్ని కొడదామన్నంత కోపమూ వచ్చింది. కాని కిట్టిఅన్నదాంట్లో తప్పులేదు...సరిపెట్టుకుంది. ఆ బాధనంతా బరువుగా గుండెల్లోనే దాచుకుంది. "మరి కాట్టదూ! వాళ్ళనాన్న చనిపోయాడంటే! వాడికి కోపంరాదూ? తప్పునాయనా అలాఅనగకూడదు", అంది తనకు తాను సంభాళించుకాని, రామూకు ఆ సమాధానం అసంతృప్తిగానే అయ్యింది, కానీ అందులోనే తనకు కావల్సిన సమాధానంవుందని తెలుసుకో లేక పోయాడు పాపం రాము. రోషంగా ఇలా అన్నాడు. "మరి వాడు నాన్నను ఎందుకనాలి? నాకు మరికోపం రాదేంటి?...వాళ్ళ నాన్న పట్నం వెళ్ళాడు. మరి అందుకే నేనలా అన్నా అమ్మా! అలా వూరుకుంటా వేమ్మా? మరివాడు ఆలా అంటే నీకు కోపంరాదేం?", అని తల్లిముఖంలో ముఖంపెట్టి చూస్తూ అమాయకంగా అడిగాడు రాము. తల్లి అసలు వింటుందోలేదో గ్రహించ లేక పోయాడు. ఆ పలుకుతున్న పెదిమలను ఆనిర్జీవ నేత్రాలను శోక ముద్రఅయిన ఆముఖకవళికలను గ్రహించాడు.

ఇంత మాట్లాడినా తల్లిఅలాగే! నిశ్చేష్టురాలై నిల్చుండటం చూసి రాము కొంచం భయభీతుడయ్యాడు.

...అలాగే భయంగానే ఆమె ముఖంలోకి చూడ్డం ప్రారంభించాడు. లక్ష్మమ్మ తనలో—నేను ఇపుడు చెప్పకపోయినా ఎప్పటికైనా నిజంతేల్చుకుంటాడు.

నేనబద్ధం చెప్పానని నన్నపార్థం చేసుకుంటాడు. అందుకే నిజంచెప్పడానికే నిశ్చయించుకుంది. కాని... "రామూ! అవన్నీ ఇపుడెందుకు నాయనా?" అని మాత్రం అనగల్గింది. కాని రాములో ఎటువంటి దుఃఖ ఛాయలు పొడసూపనందున లక్ష్మమ్మ మరలా నాలుక కరచుకుంది. ఇక రాము ఆవిషయం ఎత్తగూడదని అనుకున్నాడు. "అమ్మా! ఆకలివేస్తుందే!" అన్నాడు... క్షణం ఓనిమిషం! నిశబ్దం!...ఎంత బాధలోవున్నా... రాము ఎప్పటికైనా ఇలా అడుగుతాడని అనుకుంది... భర్తలేని బాధకన్నా...రాము అడిగిన ఈమాట మరీ బాధపెట్టింది...అది నెలాఖరు కావడం వల్ల యింటిలో బియ్యం నిండుకున్నాయి. అందుచే అన్నం వండలేక పోయింది.

శంకరంగారి దగ్గరికి వెళ్ళి అడుగుదామనుకుంది కాని అడగలేక పోయింది. రాము మరలా అదేమాట వెంటనే ఏదో జ్ఞాపకం వచ్చిన వాడిలా చొక్కా జేబులు తడుముకున్నాడు...తనకు కావల్సిన వస్తువు జేబులోలేదు... వుండాలి? ఏమైంది?" అటుఇటు చూచాడు అల్లంత దూరంలో చాకిలెట్లు పడివుండటం గమనించి అవితెచ్చుకొని తల్లికి నవ్వుతూ చూంపిచాడు...

"రామూ! అవెక్కడివిరా? ఎవరిచ్చారు? ఆశ్చర్య చకితయై అడిగింది. "అమ్మా! మరే నిన్న సత్తిరాజు బాబాయి ఇచ్చాడే!...చాలామంచోడే! అమ్మా...నీకు ఇవ్వమన్నాడు ఒకటి మర్చిపోయా ఇదిగో! తీసుకోవే". అన్నాడు రాము. వాటిని చూడటంతోడనే వళ్ళుమండి, రాము ఒకటి నోట్లో పెట్టుకుండగా కోపంతో! బలవంతంగా గుంజుకొని తను విసిరి వేయగలిగినంత దూరంగా వీధిలోకి విసిరేసింది. రాముకి ఏమిఅర్థంకాలా...అలా వీధిలోకి చూస్తూవుండి పోయాడు...ఇంతలోకి ఓపిల్లవాడు ఎవరో త్రోవలో చాకిలెట్లు పడివుండటం చూచి...తీసుకుని అదేపరుగు లంకించుకున్నాడు...

రాము గుటకలుమింగాడు...మరలా తల్లివైపుచూశాడు. లక్ష్మమ్మ సత్తిరాజును మనస్సులో అసహ్యించుకుంది...'ఛీ'...ఛీ! ఏంపాడు మనష్యులు...ఆడది ఒంటరిగా వుంటే! భర్తలేనిది అని జాలిచూపడం పోయి...ఎంత నీచంగా...ఎంతహీనంగా చూస్తారు?... ఛీ! ఎలా ఈ సత్తిరాజును, పోతురాజును వదిలించుకునేది?...వీరికి దూరంగా...పారిపోతే?...ఎక్కడికి పారిపోవాలి? . హూ! అన్నింటికీ ఆ భగవంతుడే వున్నాడు",

...ఇలా ఆమె పరిపరి విధాలా ఆలోచిస్తూంది.

ఒకక్షణం ఇద్దరి మధ్యా మౌనం రాజ్యం చేసింది.

అంతే!...వారిద్దరు అలా మౌనంగా ఎంత సేపు వున్నారో ఏమో మరి "సుబ్బిగాడు" వచ్చి "ఏరా!



మీకు తెలుసా? మీరు ధరించియున్నది

సి. టెక్స్

బనియన్లని?

లేనిచో, నేడే "సి. టెక్స్" బనియన్లను
కొని ధరించండి.

అవి :—చక్కని అల్లిక — సరైన కొలత,
దీర్ఘకాల మన్నిక, ధరించితె హాయి నిచ్చును.

: తయారించువారు :

Grams :-CEETEX Phone : 21290
CHOWDAMBIKAI KNITTING CO.,
KAMARAJ ROAD : : TIRUPUR - 638604

రామూ! ఈరోజు బడికిరావా? అని పిలిచేంత వరకూ రామూకుగానీ లక్ష్మమ్మకుగానీ మెలకువరాలేదు. రాము మారు మాట్లాడకుండా ఆకలితోనే పుస్తకాలను తీసుకుని సుబ్బిగాడితో బయలుదేరాడు.

...వెళ్తున్న ఆ మిత్రద్వయాన్ని గుమ్మలవద్ద నిలబడి చూచింది. “ఏరా! రామూ! నీవెప్పుడూ అలా చినిగిపోయిన బట్టలేవేసుకుంటావేరా? అలా అయితే నిన్ను మా జట్టులోంచి తీసేస్తాం? తెలిసిందా?” అన్నాడు సుబ్బిగాడు రాము వేషాన్ని వీక్షించి అసహ్యాన్నివ్యక్తం చేస్తూ.

రాము ఆమాట విన్నదే తడువుగా కళ్ళవెంట అప్రయత్నంగా బొటబొటమని కన్నీళ్ళు కార్చాడు...మరి లక్ష్మమ్మ గమనించకుండా వుంటుందా? “ఏరా! సుబ్బిగా! నువ్వు అలాగంటే! ఎలాగురా! అయినా ఈ బట్టలను బట్టి మనుషులకు విలువ వస్తుందంటావా? గుణంలో వుండాలిగాని! మేము పేదవారమటరా! మా అమ్మ ఎపుడూ అంటుంది...మరి మీలాగా మేము ఎలా? తినగలం? ఎలా మంచి బట్టలు వేయగలం?” అన్నాడు.

లక్ష్మమ్మ వారి సంభాషణ వినగల్గింది...విన్నతరువాత తనకొడుకు వయస్సులో చిన్నవాడైనా తనకుటుంబ, విషయాలను క్షుణ్ణంగా తెలుసుకుని చక్కగా సమాధానం చెప్పగల్గినందుకు ఆశ్చర్యపడింది ... సంతోషపడింది. రామూని మనస్సులో మెచ్చుకుంది ఆరాము అన్నమాటలే లక్ష్మమ్మ చెవిలో మారు మ్రోగాయి...రాము మరలా మధ్యాహ్నానికి గానిరాడు...ఎలా ఆకలికితట్టుకోగలడు ...మంచి నీళ్ళైనా తాగివెళ్ళలేదు...సాయంత్రం ఇంటికి వచ్చేప్పటికి ఏమైనా చేసి పెట్టాలి! ఎలాగైనా చేసి పెట్టాలి అనుకుంది. కనుచూపు మరుగైయ్యేంత వరకూ కొడుకును మనసార చూచుకొని ఆ తరువాత ఇంట్లోకి వెళ్ళిపోయింది.

♦ ♦ ♦

రోజులు రైలుబండిలా పరుగులు పెట్తున్నాయి! శంకరం లక్ష్మమ్మని ఒక కంట కనిపెట్టుకుంటూ? ఏ లోటు రాకుండా చూస్తున్నాడు. అయినా ఆమెకు భర్తలేని లోటు ఆయన ఎలాతీర్చగలడు?

ఆ భగవంతుడుగూడా తీర్చలేడే మరి?

రాముపై శంకరంగారికి ఒక విధమైన ప్రేమాభిమానాలు కలిగాయి. “గిరి తరగతివాడే కాబట్టి రాముతో నీవుగూడా ఇక్కడే వుండిపోగూడదు?” అని శంకరం లక్ష్మమ్మతో అప్యాయంగా ఎన్నోసార్లు అన్నాడు. కాని లక్ష్మమ్మ అంగీకరించ లేదు. గిరితో స్నేహంచేస్తే తనరాము పూర్తిగా చేడిపోతాడని, తనను అనుకున్న ఆశలన్నీ అడియాసలౌతాయని అందుకనే రోజూ ఏదో సమాదానం చెపుతూ సరిపుచ్చుతుండేది. కాని శంకరం తన పట్టువిడవలేదు. రాము తెలివిగల వాడని శంకరంకి తెలుసు...బుద్ధిమంతుడనీ తెలుసు... రాము గిరితో వుంటేనైనా గిరి ఒకమార్గంలో పడతాడేమోనని శంకరంగారి ఆశ. ప్రతిరోజు అడగటం వలన ఒక రోజు లక్ష్మమ్మ బాగాఆలోచించింది. తనకు భర్త లేదు, ఒంటరిదాన్ని ఎపుడు ఏమౌతూందో? ఎవరికేం తెలుసు?

సత్తిరాజు, పోతురాజుల బారినుండి తప్పించుకోవాలంటే ఇదే సరైనమార్గం...అని అనుకుంది.. ఆరోజు మరలా శంకరంగారు అడగగానే “అలానే! బాబుగారూ!” అంటూ అక్కడే వుండడానికి నిశ్చయించుకుంది. తమ మకాం శంకరంగారింటిలోకి మారి పోయింది...శంకరంగారు వారికి ఒక గది ప్రత్యేకంగా కేటాయించి ఇచ్చారు. రాముకు గిరితోబాటు పుస్తకాలు, బట్టలుకొని చాలాప్రేమగా చూడసాగారు.

గిరికిపుడు తెలిసింది. క్లాసులో ఫస్టుమార్కులు తెచ్చుకునే రాము ఎవరో...రాము కూడా గిరి ఎవరో తెలుసుకున్నాడు.

రాము చక్కగా చదువుకుంటూ మంచిమార్కులు తెచ్చుకుంటూ...క్లాసు టీచరుమన్నలను పొందడమే గాకుండా చివరికి హెడ్‌మాష్టరుగారి ఆశీస్సులనూ పొందాడు...

అందరి టీచర్లకు రాము అంటే సదభిప్రాయం ఏర్పడింది. అందరి తలలో నాలికలా మెలిగేవాడు రాము. గిరి క్లాసుటీచరు ఎన్నోసార్లు గిరితో “ఒరేయ్! గిరీ! రామును చూచి బుద్ధి తెచ్చుకోరా?” అంటుండేవాడు గిరికి ఈమాటన్నపుడు ఒళ్ళుమండింది. అందరి మెప్పుదలలను పొందిన రాముపై ఈర్ష్య, అక్రోషం పెంచుకున్నాడు గిరి...“వాడెవడో! అడుక్కుతినే వాణ్ణి

చూసి నేను బుద్ధితెచ్చుకోవాలా ?" ఛీ! ఛీ! ఎంత మాటన్నాడు ?" కానీ ఏమిచేయగలడు ? ఆకోపమంతా ఇంటి దగ్గర రామూ మీద చూపించేవాడు.

తన చేతిక్రిందివాడు గనుక అడ్డమైన చాకిరీ చేయించుకునేవాడు.

—బూట్లకు పాలీషు వేయమనేవాడు—తనకుస్నానానికి నీళ్ళుపెట్టమనేవాడు—పైగా తిడుతుండేవాడు, కొడుతుండేవాడు. రాము అన్నింటికీ ఓర్పుకుని చెప్పిందల్లా చేసేవాడు—కొన్నికొన్నిసార్లు బాధగా తల్లితో చెప్పుకునేవాడు. గాని లక్ష్మమ్మ మాత్రం ఏమి చేయగలదు ? "అయ్యో! మన ఇంటిదగ్గర వున్నాబాగుండేది!" అని వాపోయేది—ఓదార్చేది! అంతకంటే ఆమె ఏమిచేయగలదు పాపం ? గిరి ఒక్కడేగాక అతని మిత్రులుగూడా రాముని నానామాటలనేవారు, నానా హింసలు పెట్టేవారు. వారు ఎన్నివిధాల హింసించినా ఓర్పుతో సహించేవాడు రాము.

శంకరంగారు రాముని కన్న కొడుకులా ప్రేమాభిమానంగా చూడ్డానికి ఒక బలమైన కారణంవుంది.

అదిఒక ఆదివారం. స్కూలు పిల్లలందరూ ఎక్స్‌కర్షన్‌కై ఆవూరి వెలుపల నున్న లాకులదగ్గరకు వచ్చారు.

(సశేషం)

★

## గొప్పలు చెప్పే గోపన్న

(పిల్లల పాట)

గొప్పలు చెప్పే గోపన్న!
ఏమి చేసెనో వినుమన్నా!!
మిత్రులనందరి తోలుకొని
అడివికెళ్ళను వేటకని.

జింకను చూచి పులి అని భయపడి
చెంగున గోపన్నెగిరాడు
పిక్కల బలమును చూపాడు
మిత్రులు హేళన చేశారు
బడాయి తగదని చెప్పారు.

—ఎర్రోజు సత్యం.

# : అగ్గిపుల్ల :

* రచన : శ్రీ యల్. రాజాగణేష్ *

★

ట్రిక్......టక్......టక్......లయబద్ధమైనబూట్ల చప్పుడు తక్కున ఆగిపోయింది. అద్దంలో తనను తాను చూసుకుంటున్న కిశోర్‌కి తనకు బదులుగా ధనలక్ష్మి కనిపించింది. డబ్బు డబ్బు-డబ్బు. ఆశ్చర్యంగా, ఆనందంగా డబ్బుకేసి చాలాసేపు చూస్తూ ఉండిపోయాడు. అందమైన అమ్మాయి. ఆ అమ్మాయిపేరు ధనలక్ష్మి ఆ అమ్మాయి ఒంటిపై ఇరవై తులాల బంగారం, చేతుల్లో ఇరవై వేల నోట్లకట్టల కట్నం. ఆమె దూరమై పోతుందేమోనన్న భయంతో పట్టుకోవాలని చూశాడు తను ఆత్రంగా. కానీ అద్దం మాత్రమే తన చేతికి తగిలింది అంతే. నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ నవ్వుకున్నాడు. నవ్వినవ్వి-నువ్వెక్కడికి పోతావ్ లే గొణుక్కున్నాడు మళ్ళీమళ్ళీ నవ్వుకున్నాడు కిశోర్.

అద్దంలో తననుతాను చూసుకుంటున్న అరవిందకు తనకు బదులుగా కిశోర్ కనిపించాడు. ఇంకా ఇంకా అతనే కనిపిస్తుంటే ఆశ్చర్యంగా ఆనందంగా అలా చూస్తు ఉండిపోయిందామె చాలాసేపు.

అదే చూపు, అదేనవ్వుముఖం ఇద్దరి మధ్యానిలిచిన మౌనంలో ఎంతాలోచించినా అర్థంకాని మూగభాష. ఏవేవో మూగ బాసలు మైమరపు ఆదమరపు అంతే. అతను కరిగి